శ్రీ శంకర భగవత్పాదుల ప్రకరణ గ్రంథం

# తత్త్వబోధ



: వ్యాఖ్యాత :

**"అభినవ వ్యాస", "జ్ఞానప్రపూర్ణ"**


**శ్రీ దేవిశెట్టి చలపతిరావు B.Sc[Ag]**

వ్యవస్థాపకులు

ఆధ్యాత్మిక జ్ఞాన పీఠం : చిలకలూరిపేట.

**Website : WWW.SRICHALAPATHIRAO.COM**


పూజ్య గురుదేవులు
జ్ఞానప్రపూర్ణ
శ్రీ దేవిశెట్టి చలపతిరావు గారు B.Sc., (Ag)
వ్యవస్థాపకులు : ఆధ్యాత్మిక జ్ఞానపీఠం, చిలకలూరిపేట
Contact : (Mobile) 80085 39770 / (Land Line) 08647 254716
Email : care@srichalapathirao.com
Visit www.srichalapathirao.com to listen Pravachanas

# మావద్ద లభించు గ్రంధములు

1. కర్మసిద్ధాంతం....................................................30/-
2. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'భజగోవిందం'..................100/-
3. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'తత్త్వబోధ' ............ 200/-
4. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'ఆత్మబోధ' ...............200/-
5. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం'... 100/-
6. భగవాన్ శ్రీ రమణమహర్షులవారి 'ఉపదేశసారం' ........150/-
7. సదాశివ బ్రహ్మేంద్ర స్వాములవారి 'ఆత్మవిద్యావిలాసం'.. 100/-
8. శ్రీ నారదభక్తి సూత్రములు ............................. 200/-
9. శంకరాచార్యులవారి 'వివేకచూడామణి' (8 గ్రంథముల సెట్) 1200/-
10. ఈశావాస్యోపనిషత్తు ................................... 100/-
11. కేనోపనిషత్తు ...............................................100/-
12. కైవల్యోపనిషత్తు ......................................... 150/-
13. కఠోపనిషత్తు ............................................. 350/-
14. ముండకోపనిషత్తు ........................................ 200/-
15. మాండూక్యోపనిషత్తు ................................... 200/-
16. ముక్తికోపనిషత్తు ......................................... 300/-
17. బ్రహ్మసూత్రములు – 1 ................................. 200/-
18. బ్రహ్మసూత్రములు – 2 ................................. 300/-
19. గీతమాలిక ...................................................150/-
20. శ్రీమద్భగవద్గీత (18 గ్రంధముల సెట్) ................ 2000/-

**మొత్తం 44 గ్రంధములు (postal charges) తో కలిపి – 6,950/-**

మావద్ద లభించే అన్ని పుస్తకముల వివరముల కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయండి :

**http://www.srichalapathirao.com/catalog**

**PAYTM OR GOOGLEPAY us using : 9538858115**

OR **us Using 9538858115**

**Pay us through Net Banking :**

**http://srichalapathirao.com/PDFs/Bank.pdf**

మీకు మరేదైనా సందేహం ఉంటే care@srichalapathirao.com కు ఈమెయిల్ పంపగలరు లేదా +91 80085 39770 OR +91 95388 58115 నంబర్ కు ఫోన్ చేయగలరు.

అన్ని పుస్తకములను లేదా కొన్ని పుస్తకములను లేదా గురుముఖతా ప్రవచనములను (వీడియో ప్రవచనముల కొరకు) శ్రవణం చేయుటకు DVD, External Hard Disk లేదా Audio CD, Pen Drive కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయండి :

**http://www.srichalapathirao.com/catalog**

# గురుదేవుల పరిచయము

శ్రీ దేవిశెట్టి చలపతిరావుగారు 1946 సెప్టెంబర్ 12వ తేదీన గుంటూరు జిల్లా తుర్లపాడు గ్రామంలో జన్మించారు. తండ్రి వీరరాఘవయ్య, తల్లి పుల్లమ్మ. వీరి నివాసం చిలకలూరిపేట. ప్రాధమికవిద్య తుర్లపాడు గ్రామంలోను, ఉన్నత విద్య చిలకలూరిపేటలోను అభ్యసించి, బాపట్ల వ్యవసాయకళాశాల నుండి B.Sc. (Ag.) ప్రధమశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు.

పూవు పుట్టగానే పరిమళిస్తుందనే నానుడి ప్రకారం 4 సంవత్సరాల వయస్సు నుండి 8 సంవత్సరాల వయస్సు వరకు వీరి నోటి నుండి ఏ వాక్కు వస్తే అలాగే జరిగేది. పూర్వజన్మ సంస్కారం వల్ల వీరు 12 సంవత్సరాల వయస్సు నుండే రామాయణ, భారత, భాగవత గ్రంధాలను, పురాణాలు - ప్రబంధాలను అధ్యయనం చేయటం ప్రారంభించారు. ప్రత్యేకంగా మహాభారతంపై విశేషమైన ఆసక్తి కలిగి, 20 సంవత్సరాలకుపైగా ఆంధ్రమహాభారతం, సంస్కృతమహాభారత గ్రంధాలపై తీవ్ర పరిశోధనలు గావించి, చిలకలూరిపేటలో 1988 నుండి 1992 వరకు ధారావాహిక ప్రవచనములు చేసి, శ్రోతల ప్రశ్నలకు అప్పటికప్పుడే జవాబులిస్తూ వారికి సందేహనివృత్తి గావించారు.

1990 నుండి చిలకలూరిపేట చిన్మయమిషన్ కార్యదర్శిగా అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను, హోమాలను, పూజలను, గీతాజ్ఞానయజ్ఞాలను, సత్సంగాన్ని నిర్వహించారు. 1994 లో 'ఆధ్యాత్మిక జ్ఞానపీఠాన్ని' స్థాపించి, ప్రసన్న బండ్లమాంబ శ్రీ రాజమాతాదేవి వారిచే ప్రారంభింపజేశారు. అప్పటి నుండి

ప్రతిరోజూ సత్సంగము, ప్రతినెల గీతాపారాయణలతోబాటు శ్రీకృష్ణ జన్మాష్టమి, గీతాజయంతి, శంకరాచార్యజయంతి, రమణమహర్షి జయంతి, ఆషాఢ - కార్తీక - మాఘ - వైశాఖ పౌర్ణమిల యందు ఆధ్యాత్మిక సదస్సులు, జన్మదినోత్సవం, విజ్ఞానయాత్రలు, వనసమారాధనలు, ధ్యానతరగతులు, వార్షికోత్సవం మొదలగు అనేక కార్యక్రమాలను జరుపుకొనుటలోను, నిరంతర జప, ధ్యాన, ఆత్మవిచారణ, సాక్షీభావన, బ్రహ్మనిష్ఠ మౌ||న సాధనలతో, పూర్తి ఆధ్యాత్మిక జీవితాలను గడుపుటలోను, మాకు సదా మార్గదర్శకులుగా ఉండి మా వెన్నుతట్టి, చేయిపట్టి ముందుకు నడిపిస్తున్న కర్మయోగులు, జ్ఞాన ప్రపూర్ణులు మా గురుదేవులు.

భగవంతుడు నిర్దేశించినబాటలో పయనిస్తూ, తనలో నిక్షిప్తమైయున్న ఆధ్యాత్మికజ్ఞానాన్ని పదిమందికీ పంచాలనే సంకల్పంతో 1996 నుండి వివిధ పట్టణాలలో ఆధ్యాత్మిక జ్ఞానయజ్ఞముల ద్వారా భగవద్గీత, ప్రకరణ గ్రంధాలైన శ్రీ ఆది శంకరాచార్యులవారి భజగోవిందం, తత్వబోధ, ఆత్మబోధ, అద్వైతసారం, వివేకచూడామణి, శ్రీదక్షిణామూర్తిస్తోత్రం, అపరోక్షానుభూతి, శ్రీ సదాశివబ్రహ్మేంద్ర స్వాములవారి ఆత్మవిద్యా విలాసం, శంభునటనం, భగవాన్ శ్రీ రమణమహర్షుల వారి ఉపదేశసారం, నారదభక్తిసూత్రములు, బ్రహ్మసూత్రములు, ఇంకా రామాయణ, భారత, భాగవతములు, అలాగే ఈశ, కేన, కఠ, ముండక, మాండూక్య, కైవల్య, తైత్తిరీయ, సూర్య, మొదలగు 108 ఉపనిషత్తులపైనను ప్రవచనములుచేస్తూ జ్ఞాన సుగంధాలను నలువైపుల ప్రసరింపజేస్తున్నారు. ఇప్పటివరకు చిలకలూరిపేట,

విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్, రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్, వినుకొండ, శ్రీశైలం, కాశీ, తిరువణ్ణామలై, నెల్లూరు, బాపట్ల మొదలగుచోట్ల 230 ఆధ్యాత్మిక జ్ఞానయజ్ఞములను చేశారు. 1998 లో వి.టి.పి.యస్. ఎ.కాలనీ యందు 108 హోమకుండాలతో వాసుదేవ మహాయజ్ఞాన్ని నిర్వహించారు.

1993లో భగవద్గీత ముగింపు సందర్భంగా, 2001లో వివేకచూడామణి ప్రవచనముల ముగింపు సందర్భంగా చిలకలూరిపేటలోను; 1999లో భగవద్గీత ప్రవచనముల ముగింపుసందర్భంగా, 2002లో వివేకచూడామణి ప్రవచనముల ముగింపుసందర్భంగా వి.టి.పి.యస్.లోను శిష్యులందరూ గురుదేవులను ఘనంగా సన్మానించారు. 2006లో 100 జ్ఞానయజ్ఞాలు పూర్తిగావించిన సందర్భంగా శిష్యులందరూ కలసి 'జ్ఞానప్రపూర్ణ' బిరుదుతోను, 2011లో మహాభారత పరిశోధనలో గురుదేవుల కృషికి 'అభినవ వ్యాస' బిరుదుతోను గురుదేవులను సత్కరించటం జరిగింది.

1994లో సామాన్యులకు కూడా వేదాంత విషయాలు సులభంగా అర్థమయ్యేరీతిలో గురుదేవులు 'కర్మసిద్ధాంతం' అనే చిన్న గ్రంథాన్ని రచించి ప్రచురింపజేశారు. తిరిగి 2002లోను, 2008లోను, 2009లోను, 2013లోను, 2015లోను, 2018లోను పునర్ముద్రణ జరిగింది. 1998లో శుక్లయజుర్వేదము నందలి 'ఈశావాస్యోపనిషత్తు' పై అందరికి అర్థమయ్యే విధంగా సరళమైన, వాడుకభాషలో విపులమైన వ్యాఖ్యను వ్రాసి ప్రచురింపజేశారు. 1999లో శంకరాచార్యుల వారి 'భజగోవిందం' పై అందరికీ అతి

సులభంగా అర్ధమయ్యే విధంగా, ఎంతో వివరంగా, వ్యాఖ్యను వ్రాసి ప్రచురింపజేశారు. తిరిగి 2009లో ద్వితీయ ముద్రణ జరిగింది.

'భగవద్గీత' అనగానే "అమ్మో! అది మనలాంటి సామాన్యులకు కాదు" అనుకొనేవారు "భగవద్గీతను ఇంత తేలికగా అర్ధం చేసుకోగలమా?" అని అనుకొనేటట్లు ప్రవచనములు చేస్తున్న గురుదేవులు 2011లో 1, 2 అధ్యాయములను ప్రచురింపచేశారు. 2012లో భగవాన్ రమణమహర్షుల "ఉపదేశసారము" నకు, సామవేదం నుండి గ్రహించబడిన 'కేనోపనిషత్తు'కు విపులమైన వ్యాఖ్యను వ్రాసి ప్రచురింపచేశారు. ఇవిగాక 'శ్రీ నారదభక్తిసూత్రాలు', శంకరాచార్యుల వారి 'ఆత్మబోధ', 'శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం' పై ఎంతో వివరణాత్మకంగా, సోదాహరణంగా, విపులమైన వ్యాఖ్యను వ్రాసి ప్రచురింపచేశారు. 2013లో శ్రీ సదాశివబ్రహ్మేంద్రసరస్వతి స్వామి వారి 'ఆత్మవిద్యావిలాసం', భగవద్గీత 3, 4, 5 అధ్యాయములను ప్రచురింపచేశారు. 2015 లో ముండకోపనిషత్తు, కఠోపనిషత్తు, భగవద్గీత 6 నుండి 18 అధ్యాయములు ప్రచురింపజేశారు. 2017 లో బ్రహ్మసూత్రములపై వ్యాఖ్యను ప్రచురింపజేశారు. 2019లో వివేకచూడామణిపై విపులమైన వ్యాఖ్యను 8 గ్రంథముల సెట్ గా ప్రచురింపజేశారు. అలాగే 108వ ఉపనిషత్తు ముక్తికోపనిషత్తును ప్రచురింపజేశారు.

ఇవిగాక విజయవాడ నుండి వెలువడే ధ్యానమాలిక మాసపత్రికలో 2008 నుండి భగవద్గీతను, 2009 నుండి మహాభారతమును ధారావాహికంగా ప్రచురిస్తున్నారు. ఇక దేశవిదేశాలలోనున్న తెలుగువారు ఈ జ్ఞానాన్ని గ్రహించటానికి

వీలుగా www.srichalapathirao.com పేరుతో ఒక వెబ్సైట్ ను ప్రారంభించటం జరిగింది. దీని ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానపీఠం కార్యక్రమాలను, గురుదేవుల ప్రవచనాలను, గురుదేవుల వివిధ రచనలను, భజనలు, కీర్తనలను వినవచ్చును, చదువవచ్చును, ఇక వివిధ గ్రంధాలపై గురుదేవుల ప్రవచనములను CD.ల రూపంలోను, వీడియో DVD ల ద్వారా, Book రూపంలోను, PEN Drive, External Hard Disk ద్వారా అందిస్తున్నారు.

ముందుముందు మోక్షమార్గంలో పయనించే ఎందరికో మార్గ నిర్దేశనం చేయగల ఎన్నో గ్రంధాలు ముముక్షుజనావళిని తరింపజేయుటకు అందుబాటులోనికి రావాలని, అందుకు త్యాగధనులైన భక్తులు, సాధకులు, మోక్షార్ధులు ముందుకు రాగలరని భగవంతుని మనసారా ప్రార్ధిస్తున్నాను.

జ్ఞాన సూర్యునిలా ప్రకాశిస్తూ, నిస్వార్ధంగా తన సేవలను అందిస్తున్న కర్మయోగి, సనాతనమైన వైదికధర్మాన్ని ప్రచారంచేస్తూ, మాకు మార్గదర్శకులైన భగవంతుని ముద్దుబిడ్డ మా గురుదేవులను పరిచయం చేసే భాగ్యం నాకు కలిగించినందులకు భగవంతునికి శతసహస్రవందనములు సమర్పించుకుంటున్నాను.

- శ్రీమతి రావూరి అన్నపూర్ణ

అధ్యక్షులు

ఆధ్యాత్మిక జ్ఞాన పీఠం, చిలకలూరిపేట.

# తత్త్వబోధ – తొలిపలుకు

'తత్త్వబోధ' అనే ఈ చిన్నిగ్రంధం శంకరభగవత్పాదులు అందించిన ప్రకరణగ్రంధం. ప్రకరణగ్రంధం అంటే వేదాంత గ్రంధాలలో చెప్పబడిన సాంకేతికపదాల యొక్క అర్థాలను నిర్వచించే గ్రంధమే ప్రకరణగ్రంధం.

ఇది వేదాంతశాస్త్రాలలోని సాంకేతికపదాల అర్థాన్ని నిర్వచించటం ప్రారంభించి క్రమక్రమంగా మెట్టుమెట్టుగా ఆత్మజ్ఞానాన్ని అందించి మోక్షస్థితిని తెలియజెప్పి, ఆచరణకు అనుకూలమైన సలహాలనిస్తున్నది. అంతేకాదు ఇందులో **'తత్త్వమసి'** మహావాక్యాన్ని వివరించిన విధం కూడా విశేషమైనది. ఎంతో తేలికగా, సామాన్యులకు కూడా అర్థమయ్యే విధంగా మహావాక్యార్థాన్ని తెలియజేయటం ఇందులోని ప్రత్యేకత. ఈ గ్రంధం అంతా అత్యంత సులభశైలిలో సాగింది. ప్రారంభ సాధకుల నుండి అత్యున్నత స్థితిలో ఉన్న సాధకుల వరకూ అందరూ తెలుసుకోదగిన చిన్నగ్రంధం ఈ తత్త్వబోధ.

ఇందులో ప్రపంచతత్త్వాన్ని, దానికి ఆధారమైన పరమాత్మ తత్త్వాన్ని కూడా తెలియజేయటం జరిగింది. ఇంత చిన్నగ్రంధంలో ఎంతో గొప్ప వేదాంత విషయాన్ని బోధించిన శంకరుల అపార మేధాశక్తి ఇందులో మనకు కనిపిస్తుంది.

శంకరులు గొప్ప మేధాశక్తి సంపన్నులు.

- ఆచరణ పూర్వకమైన సిద్ధాంతాలతో -
- ఆదర్శవంతమైన ఆలోచనలతో -

- అపూర్వమైన వాదనాపటిమతో -
- అద్వైతసిద్ధాంత ప్రచారంతో -
- అస్తవ్యస్తంగా ఉన్న భారతదేశాన్ని - విషమపరిస్థితుల నుండి కాపాడి సనాతనధర్మాన్ని పునఃప్రతిష్ఠించి సమస్త మానవాళిని తరింపజేశారు. భవిష్యత్ తరాలకు సన్మార్గాన్ని చూపించారు.

శంకరాచార్యులు మేధావి, కవి, ప్రతిభాశాలి, తత్త్వజ్ఞాని, వైదిక మతాచార్యులు, నిరుపమానప్రజ్ఞాశాలి, సంస్కరణాభిలాషి, వేదవేదాంతవేత్త, భక్తిసాహిత్య స్రష్ట, వేదవిజ్ఞాన భగీరధుడు, నిర్వికల్ప తపోనిధి, వేదవిజ్ఞాననిధి, తర్క, వ్యాకరణ, కావ్య, నాటక, పురాణ గ్రంధాలను ఆపోసనబట్టిన మహాత్ముడు. ఏకసంతాగ్రాహి. అంతటి మహాత్ముడు అందించినదే ఈ ప్రకరణగ్రంధం - తత్త్వబోధ. ఇక గ్రంధంలోనికి ప్రవేశిద్దాం.

ఈ గ్రంధముద్రణకు సహకరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ మాజీ పౌరసరఫరాల శాఖామాత్యులు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుగారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. వారికి పరమాత్మ సర్వవిధాల శుభములను కలిగించాలని మనః పూర్వకంగా ప్రార్థిస్తున్నాను.

శ్రీ దేవిశెట్టి చలపతిరావు

గ్రంధ వ్యాఖ్యాత

# తత్త్వబోధ

**ముందుగా ప్రార్థన**

**(1) ఓం వాసుదేవేంద్ర యోగీంద్రం నత్వా జ్ఞాన ప్రదం గురుం |**
**ముముక్షూణాం హితార్థాయ తత్త్వబోధోఽభిధీయతే ||**

**ప్రతి:-** యోగీంద్రం = యోగులలో శ్రేష్ఠుడైన; వాసుదేవేంద్ర = వసుదేవుని కుమారులలో శ్రేష్ఠుడైన శ్రీకృష్ణునికి; జ్ఞానప్రదం = జ్ఞానాన్ని ప్రసాదించే; గురుం = సద్గురుదేవులకు; నత్వా = నమస్కరించి; ముముక్షూణాం = మోక్షార్థులైనవారి; హితార్థాయ= శ్రేయస్సు కోసం; తత్త్వబోధ=తత్త్వబోధ అనే గ్రంధం; అభిధీయతే= చెప్పబడుతున్నది.

**భావం:-** యోగులలో శ్రేష్ఠుడు - యోగేశ్వరేశ్వరుడు అయిన శ్రీకృష్ణునికి, జ్ఞానాన్ని ప్రసాదించే గురుదేవులకు నమస్కరించి, మోక్షార్థుల మేలు కొరకు తత్త్వబోధ చెప్పబడుతున్నది.

**వ్యాఖ్య:-** ఏ గ్రంధాన్నైనా ప్రారంభించేటప్పుడు భగవంతుని ప్రార్థించి ప్రారంభించటం సాంప్రదాయం. ఇక వేదాంతగ్రంధాలను ప్రారంభించేటప్పుడు భగవంతునేగాక జ్ఞానాన్ని ప్రసాదించి, మోక్షమార్గాన్ని చూపే గురువును స్మరించి, నమస్కరించి ప్రారంభించటం శాస్త్రసాంప్రదాయం. ఆ సాంప్రదాయాన్ని అనుసరించి ఈ తత్త్వబోధగ్రంధాన్ని ప్రారంభిస్తూ శంకరులు భగవంతుని - గురువును ఇద్దరినీ స్మరించి, నమస్కరిస్తూ ప్రారంభిస్తున్నారు. అంటే దైవప్రార్థన - గురుప్రార్థన రెండూ ఒకే శ్లోకంలో చేస్తున్నారు. అంతేగాక ఈ గ్రంధం ఎవరి కోసం? ఎందుకు

చెబుతున్నారో కూడా ఇదే శ్లోకంలో తెలియజేస్తున్నారు. భగవంతుని ఎందుకు ప్రార్థించటం? ఎందుకు నమస్కరించటం? - మనకు సమస్తాన్ని ఇచ్చి రక్షించేవాడు భగవంతుడే గనుక; ఈ శాస్త్ర అధ్యయనం ఏ ఆటంకాలు లేకుండా సాగిపోవాలని భగవంతునికి ప్రార్థన.

గురువుకు నమస్కరించటం ఎందుకు? మనకు కావలసిన జ్ఞానాన్ని - ఆత్మజ్ఞానాన్ని అందించి మోక్షమార్గాన్ని చూపేవాడు గనుక గురువుకు నమస్కారం. ఇక్కడ వాసుదేవుడు అంటే వసుదేవుని కుమారుడు అని. వాసుదేవేంద్రం అంటే వసుదేవుని కుమారులలో శ్రేష్ఠుడైన శ్రీకృష్ణుడు అని. ఆ విధంగా శ్రీకృష్ణుని స్మరిస్తూ, ప్రార్థిస్తూ, నమస్కరిస్తూ గ్రంధాన్ని ప్రారంభిస్తున్నారు.

అంతేగాదు ఇక్కడ వాసుదేవుడు అనటంలో మరో విశేషార్థం ఉన్నది. 'వసు' అంటే 'సంపద'. దేవ అంటే దానాత్ దేవః, ద్యోతనాత్ దేవః అని రెండు అర్థాలున్నాయి. దానాత్ అంటే ఇచ్చేవాడు అని - ద్యోతనాత్ అంటే వెలిగించిచూపేవాడు అని - కనుక వాసుదేవ అంటే 'సంపదలను ఇచ్చేవాడు' అని, ఒక అర్థం. 'సంపదలను వెలిగించి చూపేవాడు' అని మరొక అర్థం.

సంపద అంటే ఈ ప్రకృతి యావత్తు సంపదే.

ప్రకృతిలో ఏమున్నాయి? భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం అనే పంచభూతాలున్నాయి. ఇంకా వృక్షాలు, జంతువులు, పర్వతాలు, నదులు, సముద్రాలు, సూర్యచంద్రులు - ఈ మొత్తం ప్రకృతి సంపదయే. దీనిని ఇచ్చింది భగవంతుడేగాని ఏ సైంటిస్ట్ స్వయంగా తయారు చేయలేదు. వీటన్నింటిని ఎందుకు ఇచ్చినట్లు?

(1) **భూమి** : భూమి మనకు ఆధారంగా ఉంటున్నది. కూర్చోటానికి, నిలుచోటానికి, ప్రయాణం చేయటానికి, ఇళ్ళు కట్టుకొని నివాసం ఉండటానికి ఈ భూమియే ఆధారం. ఇంకా భూమి నుండే మనం తినే ఆహారం వస్తున్నది. సస్యాలు, కాయకూరలు, పండ్లు మొ||న వన్నీ వస్తున్నవి. భూమి నుండే ఖనిజాలు వస్తున్నాయి. ఇవన్నీ మానవుడు ఉపయోగించుకుంటున్నాడు.

(2) **నీరు** : నీరు మానవుడికి, ఇతర ప్రాణులకు దప్పికదీరుస్తున్నది. ఈ నీరే చెట్లకు కూడా కావాలి. మానవ మనుగడకు నీరు ఎంతో అవసరం.

(3) **అగ్ని** : ఆహారాన్ని పచనం చేయటానికి అగ్ని అవసరం. అలాగే మన శరీరంలో 98.4F అగ్ని ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉండేది. అగ్ని లేకపోతే - శరీరం చల్లబడితే కట్టె అయిపోతుంది.

(4) **వాయువు:**ముఖ్యంగా ప్రాణికోటి జీవనానికి తప్పనిసరి అవసరం. గాలి లేకపోతే శరీరం చెమటలు పట్టి ప్రశాంతంగా ఉండలేం. అంతేగాదు బయటనున్న ఈ వాయువే మన ముక్కు రంధ్రాల ద్వారా లోనికి ప్రవేశించి ప్రాణవాయువుగా మారుతుంది. జీవన చర్యలకు సాయపడుతుంది.

(5) **ఆకాశం** : మనం ఈ భూమి మీద తిరగటానికి అవకాశం కలిగించేదే ఆకాశం. శబ్దాలు వినపడాలంటే ఆకాశం ఉండాలి.

(6) **వృక్షాలు:**మనకు ఎన్నో విధాలుగా ఉపయోగపడతాయి. వృక్షాలు కాయకూరలు, పండ్లు, పూలు, మాత్రమేగాక రకరకాల ఔషధాలను ఇచ్చే ఔషధవృక్షాలు కూడా ఉన్నాయి. అనేక రకాల జబ్బులకు వాడే ఆయుర్వేద మందులలోను, కొన్ని ఇంగ్లీషు మందులలో కూడా ఈ

ఓషధీ మొక్కలను వాడుతారు. ఇంకా వృక్షాలు నీడనిస్తాయి. వంటచెరకునిస్తాయి. గృహనిర్మాణాలలో ద్వారాలు, తలుపులు, కిటికీలు అన్నీ ఈ వృక్షాల ద్వారానే.

(7) **జంతువులు:**అనేక జంతువులు మానవులకు ఉపయోగపడతాయి. వ్యవసాయంలో సాయంచేస్తాయి. పాలు పెరుగు, వెన్న నెయ్యి జంతువుల ద్వారానే వస్తాయి. మాంసాహారులకు ఆహారంగా ఉపయోగపడతాయి. కుక్కలు ఇంటి కాపలాగా - కొన్ని జాతులు దొంగలను పట్టటానికి ఉపయోగపడతాయి.

(8) **పర్వతాలు** : అనేక ఔషధాలనిస్తాయి. మేఘాలను అడ్డగించి వర్షాన్నిస్తాయి. కొన్ని రక్షణగా ఉంటాయి.

(9) **నదులు సముద్రాలు** : సముద్రాల వల్ల అనంత జలరాశి లభ్యం. సముద్రంలోని నీరే వేడెక్కి మేఘాలుగా ఏర్పడి వర్షిస్తాయి. ఆ వర్షం నదులకు చేరుతుంది. ఆ నీరు త్రాగటానికి, పంటలకు ఉపయోగపడుతుంది. ఆనకట్ట కట్టి - కరెంటు తయారుచేయవచ్చు.

(10) **సూర్యచంద్రులు** : ప్రపంచాన్ని వెలిగించి చూపేవారు సూర్య చంద్రులు. పగలు సూర్యుడు, రాత్రి చంద్రుడు వెలుగునిస్తాడు. సూర్యుడు వేడిని, చంద్రుడు చల్లదనాన్నిచ్చి ఆహ్లాదం కలిగిస్తాడు. చంద్రుని కిరణాల వల్ల కొన్ని పంటలు బాగా పండుతాయి. సూర్యుని లేలేత కిరణాలు శరీరానికి మేలుచేస్తాయి.

ఈ విధంగా ప్రకృతి అంతా మానవులకు మేలు కలిగించేదే ఈ ప్రకృతి మానవుల మేలుకోసం, మానవుల మనుగడ కోసం భగవంతుని చేతనే ప్రసాదించబడింది.

ఇవన్నీగాక మానవుడికి భగవంతుడు మరొక మేలు చేస్తున్నాడు. అదేమిటంటే మనం హాయిగా తిని పడుకుంటే మనలోనే ఉన్న పరమాత్మ జఠరాగ్ని రూపంలో ఉండి మనం తిన్న ఆహారాన్ని అరిగించి, సారాన్ని రక్తంలో కలిపి మన దేహమునందంతటా ప్రసరింపజేస్తూ అన్ని అవయవాలకు శక్తిని ప్రసాదిస్తున్నాడు. పనికిరాని పిప్పిని బయటకు పంపటానికి సిద్ధం చేస్తున్నాడు. ఇన్ని విధాలుగా మనకు ప్రకృతిని ప్రసాదించి, రక్షించే భగవానుని స్మరించటం ప్రతి మానవుడి కనీస భాద్యత - అదే కృతజ్ఞతగా నమస్కరించుట.

ఇక దేవ అంటే రెండవ అర్థం ద్యోతనాత్ దేవః - అంటే వెలిగించి చూపేవాడు - అని. భగవంతుడు మనకు ఈ ప్రకృతిని సూర్యచంద్రుల ద్వారా వెలిగించి చూపిస్తున్నాడు.

పగలు సూర్యుని ద్వారా వెలిగించి చూపించగా -

రాత్రి చంద్రుని ద్వారా వెలిగించి చూపిస్తున్నారు.

ఈ మొత్తం ఏ ఖర్చు లేకుండానే వెలుగునిస్తున్నారు. ఇలా మన జీవితం అంతా భగవంతునికి ఋణపడి ఉన్నది గనుక భగవంతునికి కృతజ్ఞతా పూర్వకంగా నమస్కరించి ఋణ విముక్తులం కావాలి.

ఈ ప్రార్థనా శ్లోకంలో శంకరులు కేవలం భగవంతునికే గాక గురువుకు కూడా నమస్కరిస్తున్నాడు. గురువుకెందుకు నమస్కారం?

గురువు జ్ఞానాన్ని ప్రసాదించేవాడు. ఈ లోకంలో జన్మించే ప్రతి మానవుని యొక్క పరమలక్ష్యం మోక్షప్రాప్తియే. అట్టి మోక్షాన్ని పొందాలంటే ఆత్మజ్ఞానం, వైరాగ్యం కావాలి. గురువు తనను ఆశ్రయించిన శిష్యులకు ఆత్మజ్ఞానాన్ని ప్రసాదిస్తాడు. అంతేగాక

# మావద్ద లభించు గ్రంధములు

1. కర్మసిద్ధాంతం................................................30/-
2. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'భజగోవిందం'................100/-
3. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'తత్త్వబోధ' ............ 200/-
4. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'ఆత్మబోధ' ...............200/-
5. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం'... 100/-
6. భగవాన్ శ్రీ రమణమహర్షులవారి 'ఉపదేశసారం' ........150/-
7. సదాశివ బ్రహ్మేంద్ర స్వాములవారి 'ఆత్మవిద్యావిలాసం'.. 100/-
8. శ్రీ నారదభక్తి సూత్రములు ............................ 200/-
9. శంకరాచార్యులవారి 'వివేకచూడామణి' (8 గ్రంధముల సెట్) 1200/-
10. ఈశావాస్యోపనిషత్తు ........................... 100/-
11. కేనోపనిషత్తు ...................................100/-
12. కైవల్యోపనిషత్తు .............................. 150/-
13. కఠోపనిషత్తు ................................ 350/-
14. ముండకోపనిషత్తు ............................ 200/-
15. మాండూక్యోపనిషత్తు ........................ 200/-
16. ముక్తికోపనిషత్తు .......................... 300/-
17. బ్రహ్మసూత్రములు – 1 ...................... 200/-
18. బ్రహ్మసూత్రములు – 2 ...................... 300/-
19. గీతమాలిక ........................................150/-
20. శ్రీమద్భగవద్గీత (18 గ్రంధముల సెట్) ............... 2000/-

**మొత్తం 44 గ్రంధములు (postal charges) తో కలిపి – 6,950/-**

**మావద్ద లభించే అన్ని పుస్తకముల వివరముల కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయిండి :**

**http://www.srichalapathirao.com/catalog**

**PAYTM OR GOOGLEPAY us using : 9538858115**

**OR us Using 9538858115**

**Pay us through Net Banking :**

**http://srichalapathirao.com/PDFs/Bank.pdf**

**మీకు మరేదైనా సందేహం ఉంటే care@srichalapathirao.com కు ఈమెయిల్ పంపగలరు లేదా +91 80085 39770 OR +91 95388 58115 నంబర్ కు ఫోన్ చేయగలరు.**

**అన్ని పుస్తకములను లేదా కొన్ని పుస్తకములను లేదా గురుముఖతా ప్రవచనములను (వీడియో ప్రవచనముల కొరకు) శ్రవణం చేయుటకు DVD, External Hard Disk లేదా Audio CD, Pen Drive కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయిండి :**

**http://www.srichalapathirao.com/catalog**